తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
05 మే 2026
పేజీలు 8



# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ ప్రతినిధి, మే 4(జనంసాక్షి):** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో లిఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (151) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులలోని కొన్నింటి వివరాలు. చీటకోడూరు గ్రామం, జనగామ మండలానికి చెందిన కె. గణేష్ యాదవ్, తాను బీసీ – డీ, యాదవ కులం పేదవాడు అని, తల్లిదండ్రులు కూలి పని చేస్తుంటారని, భూమి జాగా లేదు అని, ప్రైవేట్ లో చదివించే స్థోమత లేదని, బీసీ సంక్షేమ ఎంజేపీలో చదవాలనే కోరిక ఉందని, కావున సీటు ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు.పటేల్ గూడెం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన జే. సురేష్, తనకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం విద్యుత్ తీగల వల్ల ఆగిందని, దీంతో ఆర్థికంగా, ఇంట్లో సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. సిరిసన్నగూడెం గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన ఎస్. కొమ్రమ్మ, తను నిరుపేద కుటుంబానికి చెందినదని.... తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. వెంకిర్యాల గ్రామం, జనగామ మండలానికి చెందిన మామిడి అంజయ్య, తనకు పెంకుటిల్లు ఉందని, కానీ అది కూలిపోతుందని, ఉండటానికి వీలు లేకుండా ఉందని, ప్రస్తుతం అద్దెకు ఉంటున్నారని, డబుల్ బెడ్ రూం ఇల్లు కొరకు వినతిపత్రం సమర్పించనైనది. చీటూరు గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన గ్రామ పంచాయతీ సర్పంచి బర్ల గణేష్, గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలకు అదనపు తరగతి గదులు, వంటశాల షెడ్ నిర్మాణాలకు మంజూరు కోరుతూ దరఖాస్తును సమర్పించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులు ప్రజావాణిలో అప్‌డేట్ చేయాలి

**ప్రజల సౌకర్యార్థం జిల్లా, డివిజన్ స్థాయిలలో ప్రజా వాణి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ ప్రతినిధి, మే 4 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజావాణి పోర్టల్ లో అప్డేట్ అయ్యేలా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 141 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా నుండి 101 దరఖాస్తులు రాగా, డివిజన్ స్థాయిలలో వరంగల్ 26 నర్సంపేట 14 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యా రాణి, లోకల్ బాడీ వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయ లక్ష్మి, డి ఆర్ డి ఓ నాగ పద్మజ, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు తదితర అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.ఈ ప్రజావాణికి 141 దరఖాస్ మొత్తం దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి 63, పిడి హౌసింగ్ 14, జి డబ్ల్యూ ఎం సి 18 దరఖాస్తులు రాగా వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 46 వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనగా, అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్థాయి తో పాటు డివిజన్ స్థాయి ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ప్రజలు వారి సమస్యలను వారి పరిధిలోని ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించి సమస్యలు పరిష్కరించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవడమే కాకుండా హర్షం వ్యక్తం చేశారు.

## దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 55 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యలను నేరుగా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి వెంటనే రశీదు అందజేయాలని, తద్వారా వారి సమస్యపై పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన మిగితా 10లో

## శివునిపల్లి ప్రభుత్వ పాఠశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, మే 04 ( జనం సాక్షి) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లిలో ని ప్రభుత్వఉన్నతపాఠశాలను మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాల చుట్టూ తిరిగి ప్రహరీ గోడ, శిథిలావస్థలో ఉన్న పాత భవనాలు, కిచెన్ షెడ్, తరగతి గదులు, ఆఫీస్ కార్యాలయలను తనిఖీ చేశారు. పాఠశాల కు ఉన్న స్థలం ఎంత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత పాఠశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఏంటి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ తొలగించి పాఠశాల పక్కన దారికి 10అడుగులు ఉండే విధంగా కొత్తగా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని అన్నారు. అలాగే పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వేంటనేతొలగించాలని సూచించారు. అలాగే పాఠశాలలోఉన్న ప్రకృతివనాన్ని వేరే చోట కు తరలించి పాఠశాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం వాడుకలో ఉన్న భవాలకు మరమ్మత్తులు చేపట్టాలని అన్నా రు. విటన్నింటికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించా రు. పాఠశాల ప్రారంభానికి ముందే ఈ పనులన్నిం టిని పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని వెల్లడించా రు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్బంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయు రారోగ్యాలతో ఉండే విధంగా ఎల్లమ్మతల్లి ఆశీస్సు లు ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,బూర్ల శంకర్, విద్యా శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సి పల్ కౌన్సిల ర్లు, ఇతర అధికారులు, స్థానిక నాయకులు, కార్య కర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మే 6న రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, మే 4( జనం సాక్షి):** మే 6న రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో రైతు సంగ్రామ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. హనుమకొండ హంటర్ రోడ్డులో మే 6న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటున్నారని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మెడబోయిన కుమార్, మాజి కో ఆప్షన్ మెంబర్ రఫీ, మొగిలి కేశవరెడ్డి, గుర్రం రవి, మండల నాయకులు ములుక సాంబయ్య కవి, చిలువేరు చిరంజీవి, మూడు రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, రాజేందర్, చిలువేరు నాగేష్, అనుముల అశోక్, బాణాపురం రాజు, ఇందూరి నర్సిరెడ్డి, అల్లంనేని వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, బాబురావు, మంద చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనిని వినియోగించుకోవాలి

### గ్రామ సర్పంచ్ కొండ గొర్ల బాపు



**మహాముత్తారం మే 4 (జనం సాక్షి)**గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులు అందరూ వినియో గించుకోవాలని గ్రామ సర్పంచ్ కొండ గొర్ల బాపు అన్నారు. సోమవారం ఉపాధి హామీ కి సంబంధించిన పనుల వివరాలు కొత్త పద్ధతులను గ్రామ ప్రజలకు అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని తెలియజేశారు. మన గ్రామంలో ఉపాధి హామీ పనులకు అధిక సంఖ్యలో కూలీలు రావలసిందిగా సర్పంచ్ కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ ప్రకారం కొన్ని నిబంధనలు వచ్చాయి ముఖ్యంగా1. అంతకు ముందు ఉన్న పని దినాలను 100నుండి 125 రోజుల వరకు మార్చబడింది. 2. ఒక జాబ్ కార్డు లో సంవత్సరానికి కనీసం 35 నుంచి 55 రోజులు పనులు చేస్తేనే మీయొక్క జాబు కార్డు యాక్టివ్ లో ఉంటుంది లేదా రద్దు చేయబడుతుంది. 3. ప్రభుత్వ పథకాలు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు పశువుల పాకలు గొర్రెల షెడ్లు అజోల్ల పెంపకం ఇంకుడు గుంతలు మామిడి తోటలు మునగ తోటలు కూరగాయల తోటలు మొదలైనటు వంటి పనులు చేపట్టడానికి జాబు కార్డు తప్పనిసరి. 4,పనికిరాని కూలీల యొక్క జాబ్ కార్డులు పూర్తిగా రద్దు చేయబడతాయి. 5,మన గ్రామంలో ఎక్కువ పని జరిగితేనే ఉపాధి హామీ పథకంలో మన గ్రామానికిమెటీరియల్ పనులు అయినటువంటి సిసి రోడ్లు సిసి డ్రైన్లు మేకల షెడ్లు గొర్రెల పేర్లు పశువుల పాకలు కోళ్ల షెడ్లు మొదలైనవి సాంక్షన్ చేయబడతాయికావున గ్రామ ప్రజలంతా కూడా మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉపాధి హామీ పనిలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

### రెడ్డి సంఘం తరుపున 5వేల రూపాయల ఆర్థిక సాయం

**మంగపేట మే 04(జనంసాక్షి)**మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ల్యాగాల భూపాల్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై మరణించాడు. భూపాల్ రెడ్డి నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి తమవంతుగా అండగా నిలవడం కొరకు రెడ్డి సంఘం నాయకులు సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000 రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మాసిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకులు తూడి భగవాన్ రెడ్డి, ఐరెడ్డి సురేష్ రెడ్డి, పున్నం అనిల్ రెడ్డి, ఇనుముల జనార్దన్ రెడ్డి, ల్యాగాల రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అన్నారెడ్డి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంత్య పుష్కరాల భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమీక్షా సమావేశం




**కాళేశ్వరం , మే 05 , ( జనం సాక్షి)**భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో మే 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో భక్తుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, మౌలిక సదుపాయాలపై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నోడల్ అధికారులతో కలిసి కాళేశ్వరం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పుష్కరాల నిర్వహణ కోసం సుమారు 2500 మంది పోలీసు సిబ్బందిని వినియోగించనున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం సుమారు 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్కింగ్ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. వన్‌వే ట్రాఫిక్ సిస్టమ్ అమలు చేయడం ద్వారా రద్దీని తగ్గించే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు సులభంగా రాకపోకలు జరిగేలా రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల కల్పన చేపడుతున్నామని, వారి భద్రత దృష్ట్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు .అత్యవసర సేవలు, వైద్య సదుపాయాలు, లైటింగ్, శానిటేషన్ వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి



**గూడూరు,మే04(జనంసాక్షి):**వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను నష్టపరిహారం అందించాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసి డివిజన్ నాయకులు జోగ రణధీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా జోగ రణధీర్ హాజరై మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లాలో పలు చోట్ల ఉరుముల ,మెరుపులతో కూడిన ఈదురు గాలుల బీభత్సం,అకాల వర్షంతో మహబూబాబాద్ జిల్లాలో పలు చోట్ల భారీవర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా తీవ్ర ఎండలు,ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ,రైతులకు మాత్రం దుఃఖాన్ని మిగిల్చిందని అన్నారు. జిల్లాలో అనేక చోట్ల ఐకేపీ,పి ఏసిఎస్,గిరిజన సహకార సంస్థ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దయిందనీ,ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, పంటకు గిట్టుబాటు ధర చెల్లించాన్నారు. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన తీవ్ర బీభత్సం సృష్టించించిన ఉమ్మడి వరంగల్, సూర్యపేట ,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాల్లో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు,మెరుపులతో కూడిన వడగండ్ల వాన తీవ్ర బీభత్సం సృష్టించి, చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రలో పిడుగుపాటుకు ఓ రైతు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుందనీ,ఈ ఘటన స్థానికంగా కుటుబం తీవ్ర నష్టం కలిగించిందని, మృతికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ప్రభుత్వం రైతులను ఆదుకొని ,నష్టపరిహారం చెల్లించి,తడిసిన పంటలను కొనుగోలు చేసి,రైతులకు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ్యక్రమంలో జిల్లా,మండల,నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు తెలియకుండా ఆస్తి కాజేసిన కొడుకు

### వరంగల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు



**వరంగల్ బ్యూరో, మే 04 (జనం సాక్షి)** కన్న తల్లిదండ్రుల ఆస్తిని వారికి తెలవకుండా తన పేర రాయించుకుని పట్టా చేసుకొని తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్న కొడుకుపై వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాకు గ్రీవెన్స్ లో సోమవారం వృద్ధ దంపతులు ఫిర్యాదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే రాయపర్తి మండలం పెరికేడు గుంటూరు పల్లె గ్రామానికి చెందిన బుర్ర శేషగిరిరావు నాగమ్మ దంపతులు సుమారు 30 ఏళ్లుగా 14 ఎకరాల భూమిని కలిగి ఉన్నారు. అందులో వ్యవసాయం కూడా చేస్తున్నారు. అయితే 2005లో తమ పెద్ద కొడుకు అయినటువంటి రాజు వృద్ధ తల్లిదండ్రులకు తెలవకుండా తన పేర రాయించుకుని పట్టాలోకి రావడం జరిగింది. ఈ విషయం ఆలస్యంగా శేషగిరిరావు నాగమ్మలకు తెలవడంతో వారు స్థానికంగా ఉండే పెద్ద మనుషుల కు అలాగే సంబంధిత అధికారులకు కూడా చెప్పారు. అంతేకాకుండా తమపై దాడికి దిగి గాయపరిచిన సంఘటనలో రాజుతో పాటు మరికొందరిపై రాయపర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు. అయినా కూడా ఎలాంటి ఫలితం లేకపోవడంతో వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అంతేకాకుండా తాము ఇటీవల కట్టుకున్న ఇల్లు కూడా కొడుకు ఆక్రమించాడని తమని ఇంట్లో నుంచి వెళ్లగొట్టాడని, తాము గొర్రెకుంట లోని ఆనంద వృద్ధాశ్రమంలో ఉంటున్నట్లు శేషగిరిరావు నాగమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేసి తమ భూమి తమకు ఇప్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను వేడుకున్నారు.

## మృతురాలు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**చిట్యాల, మే 3 (జనంసాక్షి):**చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మూల రాజమ్మ ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరామర్శించారు. రాజమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యం కల్పించారు. రాజమ్మ చిత్రపటానికి పూలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, స్థానిక సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, ఉపసర్పంచ్ గుండెకారి స్వప్న శ్రీనివాసరావు, నాయకులు నల్ల రాజిరెడ్డి, ఆకుల సుధాకర్, మేరుగు సంపత్ కుమార్, బండి రాజు, బాధిత కుటుంబసభ్యులు, వార్డు సభ్యురాలు మూల మంజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04(జనంసాక్షి):**అలనాటి జ్ఞాపకాలను మదిలో పెట్టుకొని ఆప్యాయతను పంచుకోవడానికి ఒక వేదికను ఏర్పాటు చేసుకున్నారు రామకృష్ణాపూర్ ప్రభుత్వ బాల బాలికల పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీమా గార్డెన్ విద్యార్థులకు వేదికగా మారింది. 24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో స్నేహ బంధాన్ని పెంపొందించుకున్నారు ఆనాటి విద్యార్థులు. ముందుగా విద్య నేర్పిన గురువులకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించుకున్నారు. గురువులు చెప్పిన మాటలు శ్రద్ధగా వింటూ విద్యార్థులు లాగా మారి సంతోషంగా గడిపారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు పలకరించుకుంటూ సందడి చేశారు. తిరిగిరాని మధుర క్షణాలను గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఆపదలో ఉన్న తోటి మిత్రులకు తోడ్పాటును ఇవ్వాలని ఆనాటి విద్యార్థులందరూ నిర్ణయించుకున్నారు. పాఠాలు నేర్చుకున్న తమ విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడటం గర్వంగా ఉందన్నారు ఉపాధ్యాయులు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లెల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు

### నిరుపేద కుటుంబాల జీవితాలు అతలాకుతలం

### చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ



**సారంగాపూర్,ఏప్రిల్4(జనంసాక్షి)** మండలంలో 32 గ్రామపంచాయతీ పరిధి గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. నియంత్రించడంలో అబ్కారీ శాఖ పూర్తిగా విఫలమైంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో కిరాణా షాపుల పేరుతో 24 గంటలు మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. వైన్ షాప్ లో యజమానులకు ప్రోత్సాహం అధికారులకు అందుతున్న నెల మాములతోనే బెల్ట్ షాపుల దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కల్తీ మద్యం అధిక ధరల దోపిడీతో పాటు, యువత మృత్యువాత పడడం వంటి సమస్యలకు దారితీస్తున్నది. ఈ బెల్ట్ షాపులపై ప్రభుత్వం తక్షణమే ఉక్కు పాదం మోపాలని స్థానిక మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని చించోలి బి, జామ్, సారంగాపూర్, దని, గోపాల్పేట్, ఆలూరు, ఆడెల్లి ,బోరిగాం, బీరవెల్లి, కౌట్ల బి, స్వర్ణ, కంకేట, తాండ్ర, తదితర గ్రామాల్లో ఒక్కో గ్రామంలో 3 నుండి 4 బెల్ట్ షాప్ లు పిచ్చలవిడిగా వేలుస్తున్నాయి. 24 గంటలు మద్యం విక్రయాలు సాగిస్తున్నారు ఎంఆర్పిఎఫ్ దరలకంటే 20-30 రూపాయలు పెంచి వసూలు చేస్తూ నిర్వాహకులు లాభాలు పొందుతున్నారు. అబ్కారీ శాఖ అధికారులు కేవలం నామమాత్రంగా దాడులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. బెల్ట్ షాపుల నుంచి నెలవారీగా మామూలు అందుతున్న కారణంగా అధికారులు పట్టించుకుంటలేరని ఆరోపణలు వస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా కల్తీమద్యం సరఫరా అవుతున్న ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఉదయం ఏడు గంటల నుండి అమ్మకాలు మొదలుపెట్టడంతో పేద కూలీలు సంపాదించిన డబ్బులు మద్యానికి ఖర్చు చేసి కుటుంబాలు రోడ్డున పడేస్తున్నారు. యువత మద్యమత్తులో అతివేగంగా వాహనాలు నడుపుతూ మృత్యువాత పడుతున్నా సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అబ్కారీ శాఖ అధికారులు స్పందించి బెల్టు షాపులను నియంత్రించాలని మండల ప్రజల మహిళలు కోరుతున్నారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు పట్ల నిర్మల్లో సంబరాలు

**నిర్మల్ రురల్,మే04,(జనంసాక్షి)** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో సోమవారం పార్టీ శ్రేణులు నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ బీజేపీపై ప్రజలకు ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసం స్పష్టంగా బయటపడిందని హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్, తమిళనాడులో హిందూ సనాతన ధర్మాన్ని అవహేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రులను అక్కడి ప్రజలు గద్దె దించారని అన్నారు. అన్ని పార్టీలు ఏకమైన బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. కేరళ రాష్ట్రంలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రమని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసేందుకు ఈనెల 10న రాష్ట్రానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని అన్నారు. ఈ విజయాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు సాదాం అరవింద్, శ్రీరామోజు నరేష్, గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, ఖమ్మం సురేందర్, సూరజ్ నాయక్, ముత్యం, బీజేపీ నాయకులు అనిల్, వెంకటేష్,రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.. కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, మే 04, (జనంసాక్షి)** ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే స్పందించాలని, మండలాల వారీగా పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను శాఖల సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన పలు వినతులు స్వీకరించారు. అలాగే డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అధికారులు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# రేగుల గూడెం గ్రామపంచాయతీకి సిసి రోడ్లు మంజూరు చేసిన శ్రీధర్ బాబు



**కాటారం మే 5 (జనం సాక్షి ):** కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ లో ఉన్న రేగులగూడెం గోపాలపూర్ దేవరాంపల్లి బూడిదపల్లి గ్రామాల్లో సి సి రోడ్ల కోసం సి ఆర్ ఆర్ నిధుల నుండి 30లక్షల గ్రాంట్ విడుదల చేసిన చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు గౌ"శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు రేగులగూడెం గ్రామపంచాయతీ ప్రజల తరుపున నా తరుపున పత్యేక ధన్యవాదముల తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ . గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వీధుల్లో అంతర్గత సిసి రోడ్లు పూర్తి స్థాయిలో వేసి ఉన్నవి . ఇప్పటికి దాదాపు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పూర్తి అయినవి ఈ నిధులతో దాదాపు సిసి రోడ్లు పూర్తవుతున్నాయి. గ్రామంలోని యూత్ కాంగ్రెస్ , ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



**నడి కూడ మే 4 (జనం సాక్షి) :** దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించాలని రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. సోమవారం నడికుడ మండలం కంట త్మకూర్ వరికోల్ గ్రామాలలో మాదారం సింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటత్మకూరు గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అదేవిధంగా వరి కోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దుగ్గేల కుమారస్వామి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ మాదారం సొసైటీ కార్యదర్శి రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల చిన్ని మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు వర్ధం మల్లారెడ్డి గ్రామ పాలకవర్గాలు పంచాయతీ కార్యదర్శులు గ్రామకాంగ్రెస్ పార్టీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా కు రైతులు హాజరు కావాలి



**నడి కూడ మే 4 (జనం సాక్షి)** :తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా - 2026 కార్యక్రమం హనుమకొండలోని ఆర్ట్స్ ఒ సైన్స్ కాలేజ్ మైదానంలో 05 తేదీ నుండి 07 వరకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకుని ర్వహించబడుతుంది. ఈ రైతు మేళాకు నడి కూడ మండలంలోని గ్రామాల రైతులు హాజరుకావాలని నడికుడ మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లా డుతూనడికూడ మండలం నుండి రైతుల సౌకర్యార్థం ప్రతి రోజు ఈ కార్యక్రమానికి రెండు బస్సులు ఏర్పాటు చేయబడినవి వాటి ప్రారంభస్థలము నుండి రోజు ఉదయం 8 గంటల 40 నిమిషములకు ఈ బస్సులు బయలుదేరును.బస్సుల షెడ్యూల్05 తేదీ బస్సు - ముస్త్యాలపల్లి నార్లాపురం గ్రామాల నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.06 తేదీ బస్సు చౌటుపర్తి వరి కోల్ గ్రామాల నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.07 తేదీ బస్సు నడికూడ చర్లపల్లి గ్రామాల నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది. ఈ బస్సులు సంబంధిత గ్రామాల నుండి రైతులను మేళా ప్రాంగణానికి తీసుకువెళ్లి తిరిగి తీసుకురావడానికి అందుబాటులో ఉంటాయి. అని తెలియజేశారు మరిన్ని వివరాలకు మీకు సంబంధించిన క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు. అని తెలిపారు

## రైతు వారోత్సవాలు నెన్నెల్ రైతు వేదికలో ఘనంగా

**నెన్నెల్, మే 4 (జనం సాక్షి)**నెన్నెల్, మే 4: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నెన్నెల్ రైతు వేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పుప్పాల సృజన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు భీమా, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలను వివరించారు.ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని, పంటల దిగుబడులు మెరుగుపడేందుకు ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రామచందర్, ఏపీఎం నెన్నెల్, సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



**బోథ్, మే 04(జనంసాక్షి)** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండ లం కనుగుట్ట గ్రామానికి చెందిన మొక్క జొన్న రైతుల యొక్క పంటకు ఆదివారం మధ్యాహ్నం ట్రాన్స్ఫార్మర్‌లో నిప్పురవ్వలు చెల రేగి అగ్ని ప్రమాదానికి గురై య్యాయి..ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ రక్షణ సేన పా ర్టీ నాయకురాలు మౌనిక రాథోడ్ బాధిత రైతులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం తన చరవాణిలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తో ఫోన్లో రైతులతో మాట్లాడి ంచారు. బాధిత రైతులకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అండగా ఉంటుందని తక్షణమే ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే బాధిత రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తారని ఎవరు కూడా ఆ ధైర్య పడద్దని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయ కులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం మహిళలు ఆందోళన

## ఎంపీడీవో కార్యాలయం మెట్ల ఎక్కిన మహిళలు



**భీమిని మే 4 జనం సాక్షి** భీ మిని మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యా లయం ఎదుట మహిళలు త్రాగునీటి కోసం సోమ వారం బైఠాయించారు. తమ సమ స్యను తీర్చాలంటూ మెట్లపై కూర్చొని ఆందోళన చేపట్టారు. గత ఏడాది కాలం నుండి త్రాగునీటి సౌకర్యం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిని మండలం జగ్గ య్యపేట ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు నీటి సమస్య పరిష్కరించాలంటూ కార్యాల యం వద్ద మెట్లపై కూర్చొని నిరసన చేపట్టారు. తమకు త్రాగునీటి వసతి లేకపోవడంతో సమీప ంలోని వాగు చెలిమల నుండి ప్రతిరోజు త్రాగేందుకు నీటిని తెచ్చుకున్నామన్నారు. గ్రామ సర్పంచ్, కార్యదర్శికి పలుమార్లు సమస్యను విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ప్రతిరోజు త్రాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వేసవి ఎండాకాలం మండుటెం డలో ఈజీఎస్ కూలీ పనులు చేసుకుంటూ త్రాగునీటి వసతి లేకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నా మన్నారు. ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఎస్సీ కాలనీలో త్రాగేందుకు నీటి సౌకర్యం లేకపోవడంతో 20 కుటుంబాల ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవే దన వ్యక్తం చేశారు. అధికారులు త్రాగునీటి వసతి కల్పించేందుకు చేపట్టాలని కోరారు.

# బెల్లంపల్లిలో వ్యవసాయ వారోత్సవాలు



**బెల్లంపల్లి, మే 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో సోమవారం వ్యవసాయ వారోత్సవాలను ఏడిఏ రాజనరేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏడిఏ రాజనరేందర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేటివరకు రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందించిన వివిధ పథకాలను వివరించారు. రైతులు కొంత సేంద్రియ వ్యవసాయంతో నేల ఆరోగ్యం పరిరక్షించాలని కోరారు. మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షల ఫలితాలను బట్టి ఎరువుల వినియోగం ఉండాలని వివరించారు. ఏఈఓ తిరుపతి మట్టి నమూనాలు ఎలా తియ్యాలో చేసి చూపిస్తూ రైతులకు వివరించారు. గురజాల రైతువేదికలో ఏఓ సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ సాగు విధానాలు, రాబోవు వానకాకానికి అనుకూల వరి వంగడాలను తెలుపుతూ వివరించారు. తాళ్ల గురిజాల ఏఎస్సై అలీ మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు సాగు చేయవద్దని, నకిలీ పత్తి విత్తనాలు సాగుచేస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పశు వైద్యురాలు పావని, ఉద్యానవన అధికారి అర్చన, బెల్లంపల్లి నాయబ్ తహసీల్దార్ హమీద్, హెచ్ఈఓ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష



**బెల్లంపల్లి, మే 4, (జనం సాక్షి)**పోక్సో కేసులో ముద్దా యికి 20 ఏళ్ల కఠిన కారా గార జైలుశిక్ష, పది వేల రూపాయల జరిమానా, బాధి తురాలికి రెండు లక్షల పరిహారం ఇవ్వాలని జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ తీర్పు ఇచ్చినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం 21.10.2020 రోజున మధ్యాహ్నం 03:30 సమయంలో బాధిత బాలిక బండ సాయి కృష్ణ ఇంటికీ వెళ్లి వాళ్ళ పిల్లలతో కలసి ఆడుకోడానికి వెళ్ళినది. కాసేపటికి పాప ఇంటికీ పరిగెత్తుకొచ్చి ఒక లాగా కనబడుతుంటే ఏం జరిగింది. ఎందుకు పరిగెత్తుకుంటూ వచ్చినావని అడిగితే బండ సాయి కృష్ణ వాళ్ళ ఇంటికి ఆడుకోవడానికి వెళ్ళినాను. అక్కడ వుండగా బండ సాయి కృష్ణ అంకుల్ నన్ను రూమ్ లోకి తీసుకెళ్ళి అసభ్యంగా ప్రవర్తించడంతో పరుగెత్తి వచ్చిన అని పాప తల్లికి చెప్పగా పాప తల్లి బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇచ్చింది. అప్పటి సీఐ రాజు కేసు నమోదు చేసి తదుపరి విచారణ కోసం అప్పటి ఏసీపీ రహమాన్ విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ అనంతరం నేరం రుజువు అయినందున ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కోర్టు మంచిర్యాల జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తునిపై నేరం చేసినట్లు ఋజువు కావడంతో వలన ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమాన విధించారని, బాధితురాలికి రెండు లక్షల రూపాయలు పరిహారం ఇప్పించాలని ఆదేశించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబావు 19 మంది సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి, నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. నేరాన్ని రుజువు చేయడంలో భరోసా బృందం సహకరించారు. మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ శ్రీనివాస రావు గారు, కోర్టు సిడిఓ సరోజ, లైజన్ ఆఫీసర్లు గోవింద్ రావు, చుంచు వెంకటేశ్వర్లు, సునీల్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, మే 04( జనం సాక్షి):** మండల కేంద్రంలోని తిరుమలపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట చేను కాలిపోవడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సోమవారం సంఘటన స్థలానికి చేరుకుని పంటచేను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంట కోత దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అన్నారు. ముఖ్యంగా ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఈ ఘటనను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో మాట్లాడి బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా కూడా వీలైనంత సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంతరావు ,ఎంపీడీవో జయశ్రీ ,వ్యవసాయ శాఖ అధికారులు,ఎలక్ట్రిసిటీ అధికారులు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి

**శాయంపేట, మే 4 (జనం సాక్షి)** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు కొప్పుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో, రానున్న వానాకాలం సాగుకు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కొప్పుల గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. టి. శ్రీజయ మాట్లాడుతూ ..భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, దానికి అనుగుణంగా ఎరువులు వినియోగించుకోవాలని సూచించారు. నేల సారాన్ని పెంచడానికి సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే పంట మార్పిడి విధానంలో ప్రధాన పంటలతో పాటు పప్పుదినుసులు, ఉద్యాన పంటలను సాగు చేయాలని, సమగ్ర వ్యవసాయం ద్వారా సంవత్సరమంతా ఆదాయం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన ప్రొఫెసర్ వంశీ కృష్ణ, వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, గ్రామ సర్పంచ్ మామిడి అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి జి. అన్వేష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు భవాని, రైతులు పాల్గొన్నారు.



# పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు రాబట్ట వచ్చు

**నల్లబెల్లి, మే 04 (జనంసాక్షి):** పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు రాబట్టవచ్చునని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నాగరాజు పల్లె గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు "అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యూరియా వాడకాన్ని తగ్గించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. అలాగే నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని తెలియజేశారు. ఒకే పంటమీద ఆధారపడకుండా పంట మార్పిడినీ పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని రైతులకు సూచించారు. రసాయన మందులు ఎక్కువగా వాడకుండా అవసరం మేర వాడి ప్రకృతిని కాపాడాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం చేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ హరి, మండల వ్యవసాయ అధికారి రజిత, సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ శోభన, పంచాయతీ కార్యదర్శి విష్ణు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో ధాన్యం కొతలు ముమ్మరం :జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జిల్లాలో ధాన్యం కొతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ప్రస్తుతం పీక్ దశలో కొనసాగుతున్నందున ఎటువంటి అంతరాయాలు లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ, సంస్థ, వ్యవసాయ, సహకార, డిఆర్డీఓ, పంచాయతీ రాజ్, వైద్య శాఖల అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు, సౌకర్యాల పట్ల థర్డ్ పార్టీ పరిశీలనకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 185 కేంద్రాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటివరకు 130 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాని, మిగిలినవి సత్వరం ప్రారంభించాలని తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఐదు పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 108 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. ఈ సీజన్లో మొత్తం 1 లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత సంవత్సరం లక్షా 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఈ సంవత్సరం వరి పంట అధికంగా పండినందున మరింత ఎక్కువ ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని తెలిపారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, తాగునీటి, నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు. అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని తెలిపారు. వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న 4 రోజులు జిల్లాకు వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, గన్ని సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. కోతలు ప్రారంభమైన నేపథ్యంలో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కొనుగోలు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వారీగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించామని అన్నారు. వ్యవసాయ శాఖ ఏఈఓలు రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సరైన విధానంలో ధాన్యం విక్రయానికి మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ప్రస్తుతం పీక్ మూవ్మెంట్ కొనసాగుతున్నందున ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులకు టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అంగీకార పత్రాలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలి



**జనగామ ప్రతినిధి,ఏప్రిల్ 4(జనంసాక్షి):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం, హైదరాబాద్ లోని రాష్ట సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి రాష్ట పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్ఫాలిన్ కవర్లు ఎగిరి పోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియజేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, షామియానా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. తేమ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కూడా జాప్యం చేయకూడదన్నారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యం కొనుగోళు ్ళ పూర్తి చేయాలన్నారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. అన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగ్ లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అలాగే ఏ రోజుకు ఆరోజు ధాన్యం కొనుగోలు వివరాలను తెలియజేయాలని, ఓపీఎంఎస్ లో వెంటనే ధాన్యం కొనుగోళ్ల వివరాలను నమోదు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని పౌరసరఫరాల డీఎం సీఎస్ కు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులను తెలుసుకొని, వర్ష సూచనలు ఉంటే, వెంటనే ఆ సమాచారాన్ని కేంద్ర నిర్వాహకులకు, రైతులకు తెలియజేయాలన్నారు. టోకెన్ పద్ధతి ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, లోడింగ్, రవాణా ఏక కాలంలో జరగాలన్నారు. సరిపడా హమాలీలను పెట్టుకోవాలని, రవాణా పరంగా ఇబ్బందులకు గురి చేస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారికి సూచించారు. ప్రతి రోజూ రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, కొనుగోలు అయిన ధాన్యం త్వరగా దిగుమతి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. పంట నమోదు ప్రక్రియలో తప్పిదాలు చేసే ఏఈఓల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కేంద్రానికి ఒక వాహనాన్ని కేటాయించడం జరిగిందని, ఇప్పటికీ ఆయా కేంద్రానికి వాహనం పెట్టని వారిపై చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారికి తెలిపారు. అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ యాసంగి ధాన్యం సాఫీగా కొనుగోలు అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో రంగా రావు, డీఆర్డీఓ నూరుద్దీన్, డీఏఓ అంబికా సోనీ, డీఎంఓ రామ కృష్ణ, డీడబ్ల్యూఓ కోదండరాములు, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, డీసీఎస్ఓ పావని, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల వాసికి వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు

## లార్జెస్ట్ కరాటే డిస్లె కట్రా విభాగంలో



**మల్హర్, మే 04(జనంసాక్షి)**భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం లోని తా డిచర్ల గ్రామానికి చెందిన పెంట రఘు కరేటా విభాగం లో వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించారు. యూకే ఇంగ్లాండ్ ఆఫీసియల్ బృందం గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ అవార్డు అందజేశారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన లార్జెస్ట్ కరాటే డిస్లే కట్రా ఈవెంట్ దేశంలోని 21 రాష్ట్రాల నుంచి 2000 మంది పాల్గొన్న ఈవెంట్ లో పేంటరఘు విజయం సాధించడంతో తాడి చర్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వరల్డ్ గిన్నిస్ బుక్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత రఘు తన కోచ్ రాజు రాథోడ్ నాయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈవెంట్ ఆర్గనైజర్ విటల్ దయాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్ర దేవేందర్ గౌడ్

## ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినబుర్ర దేవేందర్ గౌడ్



**హనుమకొండ ప్రతినిధి మే 4 (జనం సాక్షి) :**హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై డీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా నిరంతరం పోరాడతానని తెలి పారు. పార్టీ ఆశయాలు, సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు.

# రైతు వేదికలో రైతులకు అవగాహన

## వ్యవసాయ అధికారిని శ్రీజ



**మహదేవపూర్: మే 4 (జనం సాక్షి ):**ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక 99 రోజుల కార్యక్ర మంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారిని శ్రీజ ఆధ్వర్యంలో మహ దేవపూర్ రైతువేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. రైతు వేదికలు నిర్వహించిన వారోత్సవాలకు మండల పరిధిలోని రైతులంతా హాజరైనారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ. ఈనెల 4 నుండి 9 తేదీ రైతు వారం కింద వివిధ రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజున ఉదయం 10 గంటలకు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, వినియోగదారులు కోరుకునే సన్న వరి, రకాల సాగుపై అవగాహన, నాను యూరియా మొదలైన కార్యక్రమాల గురించి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా సాయిల్ హెల్త్ కార్డ్స్ మహాల గురించి రైతులకు వివరించి రైతులతో నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తానని ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగిందని వ్యవసాయ అధికారిని శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ధర్మేందర్. బొమ్మపూర్ సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి. ఎడపల్లి సర్పంచి నీలారాణి. ఎల్కేశ్వరం సర్పంచి పల్లె రాజయ్య. సర్పంచులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపిని కలిసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ బాధ్యులు



**వరంగల్ ఈస్ట్, మే 04 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర డిజిపి గా నూతన బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ అధికారి సి.వి ఆనంద్ ని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సోమవారం శు భాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు , వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జి గోవర్ధన్ మరియు ఇతర జిల్లాల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం పాత్రికేయులు సొసైటీ ఏర్పాటుచేసుకోవాలి

### అదనపు కలెక్టర్ మహేందర్ జి



**ములుగు ప్రతినిధి,మే 04(జనం సాక్షి):**-జిల్లాలోని పాత్రికేయులు ఇండ్ల స్థలాలను పొందడానికి జిల్లాలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ సొసైటీ లేని కారణంగానే ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగలేదని, స్థల పరిశీలన చేసి అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జె.జాక్ కన్వీనర్ గుర్రపు శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం తో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో 2024 సంవత్సరంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేయగా నేటి వరకు భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని,ఇప్పటికైనా భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్, కో- కన్వీనర్లు పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సంగ రంజిత్,చల్లగురుగుల రాజు, లకుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల భాగస్వామ్యంతో బాలవికాస సహకారంతో ఆదర్శవంత గ్రామం గా నిలబడతాం బానోత్ ,నిర్మల వెంకన్న సర్పంచ్ గాంధీనగర్




**గోవిందరావుపేట. మే( జనం సాక్షి). 04.05. 26.**మండలం గాంధీనగర్ గ్రామంలో.88 మంది సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ బానోతు, నిర్మల వెంకన్న అధ్యక్షతన మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతు ందని.సూ చించారు గ్రామాలలో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని. గ్రామాభివృద్ధి ని సాధించాలని ఒక్కరుగా చేయలేనిది అందరు కలిసి చేస్తే సాధ్యమవుతుంది గ్రామం ఆదర్శ గ్రామం మారాలంటే. నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా. కలిసి పనిచేయాలి గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ. చైతన్యం పెంచవలసిన అవసరం. ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత చెప్పారని గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అన్నారు. అలాగే బాలవికాస సమస్త మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని. మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా. చూసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ నుండి పూర్తి సహకారం అందజేస్తామని గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా.హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని.ప్రజలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. అందరం కలిసి ఊరు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలవికాస ప్రతినిధులు వసంత, రాజ్ కుమార్ లకు.సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ వల్లపు, మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్య బిక్షపతి అన్ని పార్టీల నాయకులు, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సంస్థ ప్రతినిధులు కుర్చపెల్లి వినయ్ కుమార్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల కాసిపేట లో నిర్మించాలి

**కాసిపేట మే 4 ( జనం సాక్షి )**సోమవారం ప్రజావాణిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కాసిపేటలో నిర్మించాలని,తెలంగాణ రాష్ట్ర సేన మండల నాయకులు సోదారి సురేష్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. 2014లో కాసిపేట మండలానికి మంజూరైన సాంఘిక గురుకుల బాలుర పాఠశాలను బెల్లంపల్లి అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని, ఇట్టి పాఠశాలను కాసి పేట మండలానికి తరలించారని కోరారు. ఆదివాసులు దళితుల కోసం మంజూరైన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఇప్పటివరకు భవనం కోసం భూమిని కేటాయించకపోవడం, బాధాకరం అని అన్నారు. బెల్లంపల్లి అద్దె భవనం లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలను కాసిపేట మండలానికి కేటాంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగంపల్లి ప్రేమ్ రావు, కొరకప్పుల మహేష్ గౌడ్, సాయికుమార్ గౌడ్, సంధ్యారాణి, సురేష్, గంగాధరి రాజకుమార్, రాజన్న, సిహెచ్ తిరుపతి పాల్గొన్నారు

# రైతుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతి నిధి, మే 4(జనం సాక్షి);**రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు.సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గీసుగొండ మండలం కోనాయిమాకుల గ్రామంలోని రైతు వేదికలో 'రైతు వారోత్సవం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతు వారోత్సవాలను మే 4 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించాలని కలెక్టర్ సూచించారు.రైతు వేదికలు రైతులకు నిరంతర సమాచార మార్పిడి కేంద్రాలుగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షా పత్రం ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు.

అనంతరం ప్రధాన శాస్త్రవేత్త ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు యూరియాను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని మరియు పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచి భూమిని సంరక్షించుకోవాలని కోరారు. శాస్త్రవేత్త బి. మాధవి వరి రకాల ఎంపిక, సాగు నీటి పొదుపు పద్ధతులు మరియు పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ, రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులను విచక్షణారహితంగా వాడకుండా సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. రైతు వారోత్సవ కార్యక్రమంలో డి సి ఓ నీరజ, హార్టికల్చర్ శ్రీనివాసరావు, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా॥ ఎం. బాలకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి, ఇరిగేషన్ ఈ. ఈ. ప్రశాంతి, మరియు సంబంధిత శాఖ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, శ్రీనివాస్, కోనాయిమాకుల సర్పంచ్ వి. రాజు, మరియపురం సర్పంచ్ అర్పిత, బి.ఎస్.సి అగ్రికల్చర్ విద్యార్థులు తన్మయి, షేక్ తస్లీమా మరియు అధిక సంఖ్యలో అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ఎనిమిది వ్యక్తులు అరెస్టు



**వరంగల్ బ్యూరో, మే 04 (జనం సాక్షి)** నకిలీ నోట్లను తయారుచేసి (ప్రింట్ తీసి) మార్కెట్లో చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మరియు తెలంగాణలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి కోరిన వారికి రూపాయలు 500 నోట్ల పరిమాణంలో నల్ల కాగితలను ఇస్తూ మోసాగిస్తున్న ఐదుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి నకిలీ నోట్లను, అసలు 1,48,000 రూపాయలను మరియు సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్, 13 సెల్‌ఫోన్లు మరియు రెండు కార్లులను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1) శాగంటి కిరణ్, నివాసం: నర్సంపేట; 2) నీరటి శివ, నివాసం: నర్సంపేట మరియు 3) నీరటి రంజిత్, నివాసం: నర్సంపేట, 4) గుడికందుల రవి, నివాసం: నర్సంపేట; 5) పోరిక రాజ్‌కుమార్ ఏ రాజు, నివాసం: ఘన్ పూర్ (ములుగు), 6) తనమాల రాజశేఖర్, నివాసం: వేంసూరు, ఖమ్మం; 7) ముదురుకోల యాకంబరం, నివాసం: తాతానగర్, భువనగిరి; 8) చేను సాయికిరణ్, నివాసం: కారకగూడెం( మండలం) , కొత్తగూడెం కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, నర్సంపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగ వారు అసలు 100 రూపాయలు నోట్లను ల్యాప్ టాప్ మరియు ప్రింటర్ ద్వారా కలర్ ప్రింట్ తీసి మార్కెట్లో అసలు నోట్లుగా చలామణి చేస్తున్నారని మరియు మిగిలిన ఐదుగురు వ్యక్తులను విచారించగ వారు తెలంగాణ రాష్ట్రంలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి వారు బాధితులను నమ్మించడానికి, అసలైన 500 రూపాయల కరెన్సీ నోట్లను అయోడిన్ టింక్చర్ ద్రావణంలో ముంచడం ద్వారా వాటిని నల్లగా మార్చి, ఆపై 'హైపో' (సోడియం థయోసల్ఫేట్) ద్రావణంలో ముంచగ, రసాయన చర్య ఫలితంగా వాటి అసలు రూపాన్ని తిరిగి వచ్చేలా చేసి, వారి ప్రణాళిక ప్రకారం, వారు నల్లటి రంగు కాగితాలను కట్టలుగా కట్టి, కోరినవారికి ఇచ్చి, వారు పైన చెప్పిన విదంగా చేసినట్లయితే, అవి అసలు నోట్లలాగా మారుతాయని నమ్మించి, వారి వద్ద నుండి అసలు నోట్లు తీసుకొని పరారు అవుతారు. ఇదే విధంగా వారు గతంలో ఘనపూర్ (ములుగు), మోండా మార్కెట్ (సికింద్రాబాద్), వెంసూర్, కొత్తగూడెం, కే యూ సి మరియు సుబేదారీ పరిధిలో మోసం చేయగా వారిపై కేసులు నమోదు చేసి, జైల్ కు పంపడం జరిగింది. ఈ మద్యకాలంలో వారు తెలంగాణలో చత్రినాక (హైదరాబాద్) మరియు నర్సంపేటలలో మోసం చేసినట్లు తెలిపినారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మదుసూధన్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్, నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ మరియు నర్సంపేట సిబ్బందిని సిపి అభినందించారు.

## భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన



**స్టేషన్ ఘన్పూర్, మే 02 ( జనం సాక్షి ) :** నమస్కారం, ఈరోజు అనగా 4.05.2026 నాడు ఉదయం 10.30 గంటలకు ఘనపూర్ రైతువేదిక లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా నేల ఆరోగ్యం , భూసార పరీక్షల ప్రాముఖ్యతమట్టి నమూనాల సేకరణ, సమతుల్య ఎరువుల విని యోగం, ఖరీఫ్ సీజన్ అనుకూలమైన విత్తనాల ఎంపిక, పంటల ప్రణాళిక, డ్రోన్ వాడకం, వాటివ ల న లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించబడింది. 10 మంది ఘనపూర్ క్లస్టర్ రైతు లకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను అందించ డం జరిగింది. అనంతరం డ్రోన్ పై డెమో కూడా రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ ఏవో చంద్రన్ కుమార్,ఘనపూర్ మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ నీల రాజమ్మ, డిప్యూ టీ తహశీల్దార్, ఘనపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సనా మహవీన్, ఘనపూర్ క్లస్ట ర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్




**సారంగాపూర్,మే4(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలంలోని ఆలూరు గ్రామంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవిష్ మిత్ర సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను, సంబంధిత రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచనలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా విక్రయించుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సుధాకర్, తాసిల్దార్ విజయకాంతరావు, ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో బిజెపి సంబరాలు



**వరంగల్ ఈస్ట్, మే 04 (జనం సాక్షి)** దేశంలోని పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘన వజయం సాధించడంతో వరంగల్ నగరంలోని రంగసాయిపేట నెహ్రూ సెంటర్లో సోమవారం సాయంత్రం బిజెపి రాష్ట్ర నాయకులు, సాంస్కృతిక విభాగం ఇన్చార్జి కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో 15 సంవత్సరాల పాటు మమతా బెనర్జీ ఇష్టారాజ్యంగా పరిపాలన చేసిందని ఆమె పరిపాలనకు ప్రజలు బిజెపి గెలుపుతో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మీద పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉన్నారని, ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమమే ఈరోజు దేశ అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భారీ టపాకాయలు పేల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో షేర్ల అనిల్ కుమార్, దూదే పరమేష్, దుద్యాల అశోక్, శ్రీరామోజు మొహనాచారి, మాచర్ల చిన్నారావు, మండల రాములు, బుర్రి అశోక్, శ్రీను, నిరంజన్, విలాసాగరం నవీన్, శ్రవణ్, నంద రాము, సత్యనారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తప్పకుండ రోడ్డు భద్రత

### నియమాలను పాటించాలి..సీఐ దారం సురేష్



**ములుగు,మే04(జనం సాక్షి):-**సోమవారం రోజున ములుగు మండలం లోని అంతర్గత రోడ్లలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అయ్యే రోడ్లను ములుగు సీఐ దారం సురేష్ మరియు ములుగు ఎస్సై యు.ఉపేందర్ రావు మరియు ఆర్‌డబి ఎఈ రాకేష్ కలసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.ఈ రోడ్ల వద్ద ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉమ్మడిగా నిర్ణంచడం జరిగింది.అదేవిదంగా ప్రతి ఒక్కరు తప్పకుండ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదలను నివారించి క్షేమంగా గమ్య స్థానాలను చేరాలని,ట్రాఫిక్ నియమాలు పాటించని వారి పై తప్పకుండ చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు

### మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్



**గూడూరు,మే04(జనంసాక్షి):** రైతులు ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ రైతులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం రైతు వేదికలో "రైతు వారోత్స వాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భ ంగా నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల్యతకు ఎరువులను వినియోగించాలని,సహజ వ్యవసాయం,నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహనా కల్పించారు.అదేవిదంగా పంట రుణాలు,రైతులకు సబ్సిడీపై అందించే వ్యవసాయ యాంత్రీకరణలపై వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాఖ వారు అందించే సలహాలు సూచనలు పాటించి ,మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు మెజార్ సర్పంచ్ సునీత కొమ్మలు నాయక్ , బొల్లేపల్లి సర్పంచ్ మహేష్, మచర్ల సర్పంచ్ కొట్టెం వసంత,నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేశ్ రెడ్డి,రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో టీపీసీసీ ప్రెసిడెంట్ పూజలు



**కాళేశ్వరం , మే 05 , ( జనం సాక్షి ).** జయశం కర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు వారికి రాజగోపురం వద్ద నుండి ఆలయ సాంప్రదాయాలతో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం , అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ మోహన్ శర్మ స్వామివారి శేష వస్త్రాలతో వారిని సన్మానించిన అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కరుణాకర్ , ఆలయ ఈవో ఎస్ మహేష్ , గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం

### రైతులకు భూసార పరీక్షలు, వానాకాలం సాగుపై అవగాహన




**దిలావర్పూర్, మే 4, (జనం సాక్షి):**దిలావర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడటంవల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు కూడా తగ్గుతాయని, శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మట్టి నమూనాల సేకరణ ప్రాముఖ్యత, వాటిని సేకరించే సరైన పద్ధతులపై నిపుణులు రైతులకు విపులంగా వివరించారు. అలాగే రాబోయే వానాకాలం సీజన్లో సాగు చేయాల్సిన పంటల రకాలు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. వ్యవసాయంలో భూసారాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. భూసార పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతుల సమస్యలు, పంటల పరిస్థితి, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించగా, రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక యువరైతు పసుల పవన్ తన వ్యవసాయ క్షేత్రంలో యూరియా గుళికలు బదులు కేవలం నానో యూరియా వాడి పంట దిగుబడి సాధించి తోటి రైతులకు ఆదర్శంగా నిలిచినందున ఆయన్ను శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాల్దే అక్షర అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఉప వ్యవసాయ సంచాలకులు శ్రీమతి తేజస్విని, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నూతన గృహాలను ప్రారంభించిన కుంజా సూర్య



**మంగపేట మే 04(జనంసాక్షి)**మండలంలోని రమణక్క పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించిన రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య. సోమవారం లబ్ధిదారుల నివాసాలకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేశారు. అనంతరం రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ సతీమణి ధనలక్ష్మి వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్తిగా కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు జరగక వెంటనే పూర్తి చేసే విధంగా అధికార దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కొడవటంచ నృసింహుని దర్శించుకున్న పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు



**రేగొండ,మే 04( జనం సాక్షి):**మండలంలోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని సోమవారం పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ఆలయ పూజారుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని దర్శించడం చాలా సంతోషంగా ఉంది.ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై, రాష్ట్ర ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేనీ సంపత్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న స్టేషన్‌ఘన్‌పూర్‌కు రానున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

## సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, మే 04 ( జనం సాక్షి ) :**ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క  స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దాదాపు 50కోట్ల విలువైన విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేయనున్నట్లు మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వ ర్గంలోని వేలేరు మండలం పీచరలో 132/33 కేవి సబ్ స్టేషన్, చిల్పూర్ మండలం కొండాపూర్, జఫ ర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండ లం కుర్చపల్లి గ్రామాలలో 33/11కేవి సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం మరియు చిల్పూర్ మండలం లింగంపల్లి,పల్లగుట్ట,నష్కల్ గ్రామాలలో 33/11 కేవి సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమర్క శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించా రు. నేపథ్యంలో చిల్పూర్ మండలం పల్లగుట్ట వద్ద 5వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. సభ ఏర్పాటు కోసం స్థల పరిశీలన, చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.5వేల మంది నిర్వహించను న్న సభకు అన్నిఏర్పాట్లుచేయాలనిఅధికారులకు  సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ నిర్మాణం కొరకు ఆర్టీసీ ఆర్ఎంకు వినతి పత్రం

## కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం మే 4 (జనం సాక్షి):** కాటారం మండల కేంద్రంలోని కోట్లాది రూపాయల విలువైన ఆర్టీసీ బస్టాండ్ భూములను పరిరక్షణతో పాటు నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి చొరవ చూపాలని వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్  డిసిసి జయశంకర్ జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య మరియు కాంగ్రెస్ నాయకులు కోరారు.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు  ఆదేశాల మేరకు ఈరోజు వరంగల్ లో ఆర్ ఎం మరియు భూపాలపల్లి డిఎం సంబంధిత అధికారులతో కాటారం ప్రయాణ ప్రాంగణ స్థలం మరియు నిర్మాణం పై చర్చించారు. కోర్టులో కేసు నడుస్తునందున రాష్ట్ర లీగల్ సెల్ ను అప్రమత్తం చేసి క్లియరెన్స్ తెప్పిస్తే మంత్రి శ్రీధర్ బాబు  బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులకు తెలిపారు.బస్ స్టేషన్ నిర్మాణంతోపాటు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు ఆర్టీసీ నాయకులు లీగల్ సెల్ ద్వారా క్లియరెన్స్ సర్టిఫికెట్స్ టెండర్ ప్రాసెస్ వెంటనే నిర్వహించాలని సందర్భంగా కోరారు. ధన్వాడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరి కుమార్, యాదవ్ పున్నం రమేష్ తదితరులు ఆర్టీసీ ఆర్ఎం ను కలిసిన వారిలో ఉన్నారు.

# రైతు సంగ్రామ సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్లా



**హనుమకొండ ప్రతినిధి మే 4 (జనం సాక్షి) :**ఈ నెల 6వ తేదీన వరంగల్ లో నిర్వహిస్తున్న రైతు సంగ్రామ సదస్సు సంబంధించిన వాల్ పోస్టర్ ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి  హన్మకొండలోని వారి నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి  మాట్లాడుతూ..రైతు డిక్లరేషన్ పేరుతో మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి రైతులంతా ఏకంకావాలని.ఈ నెల 6వ తేదీన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న రైతు సంగ్రామ సదస్సు భారీ సంఖ్యలో రైతులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ములుగు/వెంకటాపూర్,మే04(జనం సాక్షి):-**వెంకటాపూర్ గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులతో ఎస్ఐ చల్ల రాజు  సోమవారం రోజున పలకరించి మాట్లాడారు పంట విధానం,ధాన్యం ఎంపిక,రైతుల కష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రతతో ఉరుములు మెరుపులు,గాలి దుమారంతో అకాలంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని,ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టాలు, శ్రీతార్ఫలిన్ అందుబాటులో ఉంచుకోవాలని జాగ్రత్తలు సూచించారు.వర్షంలో తడిసి ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలంలో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం ఆరబోసే క్రమంలో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు అన్నారు. నాణ్యమైన పంట దిగుబడి కోసం విత్తన రకాలను పెంచుకోవడం చాలా ముఖ్యమైన పద్ధతిని రైతులకు వివరించారు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో ఆధునిక వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడి పొందాలని రైతు లాభాలు గడించాలని కోరారు.రైతులు నకిలీ విత్తనాల నుండి



అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్,విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని దీని నుండి విత్తనాలు ఎవరు కొనకూడదని తెలిపారు. నమ్మకమైన డీలర్లు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొంది, కంపెనీ లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.విడి విత్తనాలతో ప్రమాదం ఉన్నదని అన్నారు.నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వలను కోరారు.

# పంట గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలి



**గంగారం మే 04 (జనం సాక్షి)**ఆరుగాలం కష్టపడ్డ రైతు కల పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఎన్ని పోరాటాలు చేసినా పాలకులు స్పందించడం లేదని గిట్టుబాటు ధర చట్టం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి ఈక బిక్షం అన్నారు. గంగారం మండల కేంద్రంలో అఖిలభారత మహాసభల పోస్టర్స్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలో విత్తనాలు నాటిన నుండి మార్కెట్కు పంట తీసుకొచ్చి అమ్మే వరకు రైతును అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు దోసుకుంటున్నారని అన్నారు. రైతులలో సరైన చైతన్యం లేకపోవడం, బలమైన రైతు సంఘాలలో సభ్యులుగా కొనసాగిపోవటం, మార్కెట్ అధికారుల వ్యాపారస్తుల జిమ్మిక్కులు అర్థం కాకపోవడం లాంటి తదితరు సమస్య లు రైతు పాలిట శాపంగా మారుతున్నాయన్నారు.రైతుల ఓట్లతో అధికారంలో వచ్చిన ప్రభుత్వాలు అడుగడుగునా రైతులు పడుతున్న అవస్థలను పట్టించుకోకుండా బాధ్యత రాహిత్యంగా ఉంటున్నారని ఆయన అన్నారు. ఒక్కొక్క రైతు తన పంటను మార్కెట్కు తెచ్చి 15 నుంచి 20 రోజులు మార్కెట్లో పడి గాపులు పడాల్సిన పరిస్థితి ఎన్నడు మారుతుందని ప్రశ్నించారు. రైతులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. వెనకబడ్డ ఏజెన్సీ మండలానికి సాగు తాగు నీరు ఈ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేక ప్రాజెక్టులు చెక్ డాములు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గంగారం మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. రైతులను చైతన్యవంతం చేయటానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రథమ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో మే 11,12,13 తేదీల్లో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయటానికి రైతాంగం పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. 18 రాష్ట్రాల నుండి రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇతర రైతు సంఘాల ప్రతినిధుల సందేశాలు ఉంటాయని ఆయన అన్నారు. మహాసభల ప్రచారాన్ని విస్తృతంగా సాగించారు. ఈ కార్యక్రమంలో గంగారం కొత్తగూడా సంయుక్త మండలాల నాయకుడు పూనం రవికుమార్, కురుసం , సిద్ధబోయిన పాపారావు, వెంకన్న, నాగేశ్వరరావు, సురేష్, మురళి, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు....

# ప్రజావాణి వినతులను వారం రోజుల్లో పరిష్కరించాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్**
- **ప్రజావాణి కార్యక్రమానికి 143 వినతులు**



**హనుమకొండ ప్రతినిధి మే 4 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులనుఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను వివరించగా, కలెక్టర్  సంబంధిత అంశాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మొత్తం 143 వినతులను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో బీజేపీ అఖండ విజయం పై హర్షం..బీజేపీ శ్రేణుల సంబరాలు



**తొర్రూరు, మే 4 (జనం సాక్షి):** ఈరోజు విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ తొర్రూరు అర్బన్ , రూరల్ మండలం అధ్యక్షులు పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు ల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బాణాసంచాలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసి బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీ కి అఖండ విజయం అందించారని తెలిపారు.బెంగాల్ లో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓట్లు వేసి మమతా బెనర్జీని రాక్షస పాలనను అంతం చేసి బీజేపీ కి అధికారం అప్పగించారని,గత కొన్ని ఏళ్లుగా ఎందరో బీజేపీ మరియు సంఘ్ పరివార కార్యకర్తల పోరాటం, త్యాగం ఫలితంగా నేడు బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, నరేంద్ర మోడీ గారి పై బెంగాల్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బెంగాల్ అభివృద్ధికి చిత్త శుద్ధి తో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.బెంగాల్ లో బీజేపీ శ్రేణులు చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కమలం జెండా ఎగురవేసే విధంగా బీజేపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించి పని చేస్తారని తెలిపారు.నరేంద్ర మోడీ గారి నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష అని మరోసారి నిరూపిత మైంది అని, బీజేపీ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ గారి సొంత గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం వారికి ఘన నివాళి అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్,గుగులోత్ భాస్కర్,అమ్మాపురం ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్,గడల శేఖర్,దూకుంట్ల విజయ, వెలగపూడి శోభా రాణి,సిహెచ్.విజయ్ కుమార్,గుండా సురేష్,గట్ల భరత్,గంధం రాజు,కొండపల్లి శ్రీను,బండి శ్రీనివాస్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చల్లా నాగార్జున రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు

## కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నిక



**వరంగల్ ఈస్ట్, మే 04 (జనం సాక్షి) :** వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా నూతన అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నగరంలోని రంగశాయిపేటలో గల విజ్ డమ్ హైస్కూల్ లో జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం వడుప్సా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఎన్నికల పరిశీలకులు ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు సమక్షంలో ఎన్నికల కన్వీనర్ ఎస్ కొమురయ్య, కో-కన్వీనర్ పి వెంకట్ రెడ్డి లు 2026-2028 సంవత్సరానికి గాను ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్ష పదవికి 3, ప్రధాన కార్యదర్శి పదవికి 2, కోశాధికారి పదవికి 3 నామినేషన్లు వచ్చినవి. పోలింగ్ జరిగిన తర్వాత పోలైన ఓట్లను లెక్కించగా వెలవడిన ఫలితాలలో నూతన కమిటీకి జిల్లా అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి (విద్యోదయ హై స్కూల్, నెక్కొండ), ప్రధాన కార్యదర్శిగా బాషెట్టి వెంకటేశ్వర్లు (సన్ రైజ్ గ్రామర్ స్కూల్, వరంగల్), కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు (శ్రీ రత్న విద్యాలయం, మొండ్రాయి) విజయం సాధించారు. అనంతరం వారిచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ మాపై నమ్మకముతో మాకు ఓట్లు వేసి గెలిపించిన కరస్పాండెంట్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన నూతన కమిటీ పిఏస్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపాల్ రావు, సమ్మిరెడ్డి, ఎంక్యూఏ బేగ్, కమలాకర్ రావు, జిల్లా నాయకులు చంద్రారెడ్డి, రాంపెల్లి రవి, సూర్యనారాయణ, రాజేందర్, రాధాకృష్ణ, అశోక్, డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్, సింగారపు రాజు, ఎర్రబెల్లి హరి కుమార్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు జనగణన స్వీయ నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరు జనగణన స్వీయ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జనగణన స్వీయ నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనగణన స్వీయ నమోదు చాలా తక్కువగా ఉందని ప్రతి శాఖ అధికారులు, వారి సిబ్బంది, కుటుంబ సభ్యులు స్వీయ గణన చేయాలని ఆదేశించారు. జిల్లాలో గత నెల 26 నుండి జనగణన స్వీయ నమోదు ప్రారంభం అయిందని, ఈ నెల 10 వరకు జరుగుతుందని తెలిపారు. పాత్రికేయులు, ప్రజలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలల్లో పని చేస్తున్న సిబ్బంది అలాగే సింగరేణి, జెన్కో తదితర పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు తప్పని సరిగా నమోదు కావాలని తెలిపారు. ప్రతి శాఖ నుండి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్వీయ గణన నమోదుకు https:// se.census.gov.in లో వివరాలు నమోదు చేసి వచ్చిన ఐడి నంబర్ ను జాగ్రత్తగా భద్ర పరచాలని, ఈ నెల 10తో ఆన్లైన్ ద్వారా నమోదు ముగిసిన తదుపరి, ఈ నెల 11 తరువాత ఇంటింటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపి అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల జనగణన సులభం అవుతుందని ప్రజలు తప్పని సరిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు వారి వారి శాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్కరికి అవగహన కల్పించి నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు.. నా భూమి నాకు ఇప్పించండి

## శ్రీ సరస్వతి శిశు మందిర్, సేవాశ్రమం నెలకొల్పుకుంటాను



**వరంగల్ బ్యూరో, మే 04 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఓ వృద్ధుడు తన ఆవేదనను వెళ్లగక్కిన సంఘటన చోటుచేసుకుంది. వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లంద గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి ఉపేంద్ర శాస్త్రి తన సొంత స్థలంలో సరస్వతి శిశుమందిర్ స్థాపించారు. కొంతకాలం నడిపించారు. అయితే 2012లో సరస్వతి వన్నాల సదాశివుడు అనే వ్యక్తికి సరస్వతి శిశు మందిర్ కోసం 20 గుంటల తన స్థలాన్ని , మరో 20 గుంటలు ఇతరులకు సంబంధించింది దానం చేశారు. ఆప్తమిత్ర మా బడి ఎడ్యుకేషనల్ సొసైటీ పేరు మీద సదాశివుడు పాఠశాలను నడిపాడు. ఇటీవల ఆ పాఠశాలను తీసేశాడు. సుమారు 40 గుంటల దానమిచ్చిన స్థలాన్ని కొందరు నాయకులతో కలిసి గ్రామపంచాయతీకి గిఫ్ట్ డీడ్ చేసినట్లు స్థలదాత గుమ్మడవెల్లి ఉపేంద్ర శాస్త్రి ఆవేదనతో వెల్లడించారు. తాను విద్యాభివృద్ధి కోసం స్థలాన్ని దానంగా ఇచ్చానని ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకి ఇవ్వడం సరైంది కాదని తన స్థలం తనకు కావాలని స్థానికంగా ఉన్నటువంటి తాసిల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్లకు మొరపెట్టుకున్నాడు. అయినా కూడా నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో మళ్లీ కలెక్టర్ కలిసి తన ఆవేదనను వెళ్ళగలిక్కాడు. తన స్థలం తనకి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను తిరిగి ఆ స్థలంలో సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలతో పాటు అమ్మానాన్న సేవాశ్రమం నెలకొల్పుతానని చెప్పాడు. ఈ సమస్యను కలెక్టర్ సంబంధిత అధికారులకు అప్పగించారు.

# ఇసుక నిర్వహణకు పేసా గ్రామసభలు ఏకగ్రీవం



**మంగపేట మే 04(జనంసాక్షి)** మండలంలోని వాడగూడెం, రమణక్కపేట, అక్కినపల్లి మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం డిసిల్టింగ్ ద్వారా ఇసుక తీసే విధానంపై ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశాల మేరకు మండల అధికారులు సోమవారం ఇసుక నిర్వహణ అనుమతి కొరకు ఆయా గ్రామాల్లో పీసా గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో గిరిజనులు మెజారిటీగా హాజరై చేతులెత్తే విధానం ద్వారా తమ నిర్ణయాన్ని తెలిపి ఏకగ్రీవం ఆమోదం తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పేసా గ్రామసభలకు వాడగూడెంలో తహసిల్దార్ తోట రవీందర్, రమణక్కపేట లో ఎంపీడీవో బానోత్ బద్రు, పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, అకినేపల్లి మల్లారం ఎంపీడీవో బానోత్ బద్రు లు హాజరై గ్రామసభలను నిర్వహించారు. వాడగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 207 మంది గిరిజన ఓటర్లు ఉండగా 110 మంది గిరిజన ఓటర్లు హాజరై నల్ల పోచమ్మ తల్లి ఇసుక సొసైటీకి ఆమోదించారు. అలాగే రమణక్కపేట గ్రామపంచాయతీ పరిధిలో 103 మందికి గాను 94 మంది సభ్యులు హాజరై కొమరం భీమ్ ఇసుక సొసైటీకి, అకినపల్లి మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో 210 మంది గిరిజన ఓటర్లు ఉండగా 178 మంది గిరిజన ఓటర్లు హాజరై ధనలక్ష్మి, విజయలక్ష్మి గిరిజన ఇసుక సొసైటీలకు చేతులెత్తే విధానం ద్వారా ఇసుక నిర్వహణకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్స్, రెవెన్యూ అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## నిర్లక్ష్యంగా వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

**కాసిపేట మే 04 ( జనం సాక్షి )** బెల్లంపల్లి నుంచి సోమగూడెం వెళ్లే రహదారిపై స్టేషన్ పెద్దనపల్లి మలబార్ ఎంటర్ప్రైజెస్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కాసిపేట ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం..కాసిపేట కు చెందిన గోడిశెల మల్లేష్ (65) తన పరిచయస్తుడైన లింగంపల్లి శంకర్ తో కలిసి బెల్లంపల్లి రైల్వే స్టేషన్ నుండి స్టేషన్ పెద్దనపల్లి వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుండి సయ్యద్ అబిద్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి మల్లేష్‌ను బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో మల్లేష్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డ్యూటీ డాక్టర్, మల్లేష్ అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. మృతుని కుమార్తె గోడిశెల వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

- ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ
- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్.జి



ములుగు,మే04(జనం సాక్షి): ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయి లో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# బంగారం దొంగలతో జాగ్రత్త

- అనుమానం ఉంటే డయల్ 100....
- బ్యాంకులు, బంగారు ఆభరణముల షాప్ ల వద్ద భద్రత నియమాలు పాటించాలి.....



ములుగు,మే04(జనం సాక్షి): ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రాంనాథ్ ఆదేశాల మేరకు ములుగు మండలంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, బంగారు ఆభరణముల యజమానులతో ములుగు సీఐ ధారం సురేష్ మరియు ములుగు ఎస్సై యు. ఉపేందర్ ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమంలో ములుగు సీఐ దారం సురేష్ మాట్లాడుతూ బ్యాంకు లు మరియు బంగారం షాపుల వద్ద సెక్యూరిటీ గార్డ్ ను నియమించుకోవాలి. అదేవిధంగా సీసీటీవీ లను ఏర్పాటుచుకొని వాటి పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలి.ఎవరైనా అనుమానితులు కనిపించినట్లయితే వెంటనే 100 డయల్ గాని,సంబంధిత పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం అందించాలి వారికీ వివరించడం జరిగింది.

# స్విమ్మింగ్ పూల్ల తనిఖీ

రామకృష్ణాపూర్, మే 04(జనంసాక్షి): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ స్థానికంగా ఉన్న మందమర్రి, రామకృష్ణాపూర్ స్విమ్మింగ్ పూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పూల్‌ల వద్ద ఉన్న వసతులు, నీటి శుద్ధీకరణ విధానాన్ని పరిశీలించారు. కోచ్‌లకు, ఈత నేర్చుకుంటున్న వారికి ఆయన పలు సూచనలు చేశారు. పూల్ వద్ద అమలులో ఉన్న మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. శిక్షణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోచ్‌లు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాల్లో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, పూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాచాపూర్ పెద్దమ్మ పండుగ వార్షికోత్సవాలు

లక్ష్మణ చందా, మే 4 (జనం సాక్షి) : మండలంలోని రాచాపూర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ పండుగ ఐదవ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రారంభమైన ఈ పండుగ గురువారం నాటితో నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగనుంది. సోమవారం రోజున శ్రీ పెద్దమ్మ దేవుని పందిరి మరియు ఊరిలో జోగు తిరగడం, మంగళవారం రోజు ఊరిలో జోగు తిరగడం, బుధవారం రోజు అమ్మవారికి బోనాలు, గురువారం రోజు శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం ముగింపు కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# రైతుల నుండి మట్టి నమూనా సేకరణ కిషోర్



గంగారం మే 04 (జనం సాక్షి) : గంగారం మండలంలోని పోనుగొండ్ల రైతు వేదికలో ప్రజా పాలనలో భాగంగా ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఇర్ప సుధాకర్ మరియు దుబ్బగూడం సర్పంచ్ పుణ్యం సంధ్యారాణి అధ్యక్షతన వ్యవసాయ విస్తరణ అధికారి ఎం కిషోర్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మట్టి నమూనాల సేకరణ మరియు సాయిల్ హెల్త్ కార్డ్స్ వలన ఉపయోగాలు అదేవిధంగా అదేవిధంగా నానో యూరియా వలన ఉపయోగాలు గురించి క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. పంటల మార్పిడి విధానం మరియు సబ్సిడీ పైన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల గురించి రైతులకు ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విత్తనాలు మరియు పురుగుమందులు ఎరువులు కొనుగోలు చేసిన వెంటనే ఆ యొక్క దుకాణదారుడు దగ్గర నుండి తప్పకుండా రసీదు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది, సరైన విత్తనాన్ని కొనుగోలు చేయాలని ఎవరైనా విలేజ్లో విత్తనాలు అమ్మిన యెడల వ్యవసాయ శాఖకు తెలియజేయాలని గ్రామ రైతులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పోనుగొండ్ల మరియు రామరం దుబ్బగూడం గ్రామ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ మొండి వైఖరి రైతుల పట్ల శాపంగా మారింది

- బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



బోథ్, మే 04 (జనంసాక్షి) : ప్రభుత్వం మొండి వైఖరి రైతుల పట్ల శాపంగా మారింది అని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు.. సోమవారం బోథ్ మండలం కనుగుట్ట గ్రామంలో అగ్ని ప్రమాదంలో జొన్న మొక్కజొన్న పంటలను కోల్పోయిన బాధిత రైతులను కలిసి పోలాలను పరిశీలించారు. అనంతరం జరిగిన నష్టాన్ని గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.మహిళ రైతులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి నేడు రైతుల పాలిట శాపంగా మారింది అని సరైన సమయంలో పంట కొనుగోలు చేపట్టక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బోథ్ విద్యుత్ శాఖ ఏఈ తో మాట్లాడుతూ సౌకర్యవంతంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎకరానికి 50 వేల నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఎకరానికి 20 వేలు అందించాలన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో వ్యవసాయ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి,సురేందర్ యాదవ్,రాజు,ప్రశాంత్, రవీ, బాబులల్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా తెప్పోత్సవం -ధోపోత్సవం...

నేడు స్వామివారికి నాగవెల్లి...



మంగపేట మే 04(జనంసాక్షి) : మల్లూరు హేమాచల క్షేత్రంలో లక్ష్మి నరసింహుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు పూజా కార్యక్రమాలను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉప ప్రధానార్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యుల బృందం రుత్విక్కులు, యాజ్ఞికులు అమరవాది రామ నరసింహాచార్యులు, శ్రీపెరంబుదూరు మదన మోహనాచార్యులు, మణిదీపాచార్యులు, భరద్వాజాచార్యులు, సాయి వెంకటాచార్యులు, కారంపూడి శ్రీనివాసావిరంచిచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల సమయంలో చతుర్ధనార్చన, శ్రీ హయగ్రీవ స్తోత్ర పారాయణం, ఎద్దుముక్కు ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించారు. అలాగే సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల సమయం వరకు స్వామివారికి తెప్పోత్సవం, ధోపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. వీరాస్వామి, దేవాదాయ ధర్మాదాయ పరిశీలకులు శ్రవణం సత్యనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఆలయ అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, నవీన్, పుల్లయ్య, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# డివిజన్ స్థాయి ప్రజావాణి



బెల్లంపల్లి, మే 4, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో ఎం ఎస్ నంబర్ 3 ద్వారా ఆదేశాలు ఇవ్వడంతో ప్రజావాణి నిర్వహించమన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో ప్రతి సోమవారం ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుదన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా 32 పిర్యాదులు స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్స్, పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ ప్రతినిధి మే 5 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లాలోని వివిధ గురుకుల హాస్టల్స్ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంజూరైన నిధులు, ప్రతిపాదిత పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పురోగతిపై అధికారులు వివరాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం కోసం తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈ సైదులు రెడ్డి, ఈడబ్ల్యుఐడీసీ కన్సల్టెంట్ నరేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.